నర్సాపూర్‌లో 'క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనం'లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట: కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతారెడ్డి

క్రిస్టియన్లకు అండగా బీఆర్ఎస్ సర్కారు

● ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

నర్సాపూర్/శివ్వంపేట, నవంబర్9: క్రిస్టియన్లకు ఎల్లప్పుడు బీఆర్ఎస్ సర్కారు అండగా ఉంటుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 'క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకట్రామ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు సహకరించి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్లు, పాస్టర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో ప్రతీ కార్యకర్తకు గుర్తింపు

శివ్వంపేట మండలం కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉప్పరి వెంకటేశం, తంబలి స్వామి, కరణం సంతోశ్‌కుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, గ్రామకమిటీ అధ్యక్షుడు సంతోశ్ తదితరులు ఉన్నారు.

నేడు సునీతాలక్ష్మారెడ్డి నామినేషన్

నర్సాపూర్/కొల్చారం, నవంబర్ 9: బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి నేడు (శుక్రవారం) ఉదయం 11:30 నిమిషాలకు నామినేషన్ వేయనున్నారని కొల్చారం మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నర్సాపూర్ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేస్తారని, కార్యక్రమానికి ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

చిలిపిచెడ్: గంగారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

చిలిపిచెడ్, నవంబర్ 9: గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటెయ్యాలని చిలిపిచెడ్ మండల నాయకులు అన్నారు. గురువారం మండలంలోని గంగారంలో చిలిపిచెడ్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ విశ్వంభర స్వామి, నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి గ్రామాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు కళ్లముందే కనిపిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిజాంపేటలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రేపు 'మాదిగ ఉపకులాల మహాసభ'

నిజాంపేట, నవంబర్ 9: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 11న నిర్వహించనున్న 'మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ'ను విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నిజాంపేటలోని నూతన బస్టాప్ వద్ద సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ హైదరాబాద్‌లో తలపెట్టిన మహాసభకు ఆయా గ్రామాల నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● 'న్యాయ విజ్ఞాన సదస్సు'లో జూనియర్ సివిల్ జడ్జి అనిత

నర్సాపూర్, నవంబర్9: ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి అనిత పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్‌లోని పోస్టుమెట్రిక్ గర్ల్స్ హాస్టల్‌లో 'న్యాయ విజ్ఞాన సదస్సు'ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరికీ సమన్యాయం అనే అంశంపై ప్రసంగిస్తూ.. లీగల్ సర్వీస్ ద్వారా ప్రజలకు అందించే ప్రయోజనాలను తెలియజేస్తూ వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల్ లీగల్ సర్వీస్ ద్వారా ఉచిత న్యాయాన్ని సంబంధిత పలు సమస్యలకు దరఖాస్తు ద్వారా తక్షణ న్యాయాన్ని పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుందర్ రాజు, న్యాయవాదులు స్వరూపరాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ, హాస్టల్ వార్డెన్ లలిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీగురుపీఠం నిర్మాణం గొప్ప విషయం

● ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

శివ్వంపేట, నవంబర్ 9: మండలంలోని గూడురులో హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్ శ్రీగురుపీఠం నిర్మించాలనుకోవడం చాలా గొప్ప విషయమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ప్రశంసించారు. శ్రీగురుపీఠంలో డిసెంబర్ 7వ తేదీన భగవాన్ శ్రీవిశ్వయోగి విశ్వంజి మహరాజ్‌చే నిర్వహించబోయే శ్రీగురుపీఠం శిలాన్యాసం కరపత్రాన్ని, శ్రీగురు వైభవం పుస్తకాన్ని వేద పండితులు బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాజీ మంత్రి సునీతారెడ్డి, ట్రస్టు చైర్మన్ శివకుమార్‌గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు రమణ గౌడ్, సూర్యంకుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, మండల సర్పంచులఫోరం అధ్యక్షుడు లావణ్యా మాధవరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రెవెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అభ్యర్థి సునీతారెడ్డి, శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్‌గౌడ్

నర్సాపూర్‌లో ఏడు నామినేషన్లు

నర్సాపూర్, నవంబర్9: నర్సాపూర్ పట్టణంలో గురువారం ఏడు నామినేషన్లు దాఖలు చేశారని ఆర్‌వో శ్రీనివాసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థులుగా గొర్రె ప్రవీణ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నవీన్‌కుమార్, నారాయణరెడ్డి, బీజేపీ తరపున మురళీయాదవ్, కాంగ్రెస్ తరపున ఆవుల రాజిరెడ్డి, ఇండి యా ప్రజాబంధు పార్టీ తరపున నర్సింహులు నామినేషన్లు దాఖలు చేశారని ఆర్‌వో వెల్లడించారు.

బీఆర్ఎస్‌లో చేరిన రుస్తుంపేట్ యువకులు

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకులు చేరిక

నర్సాపూర్, నవంబర్9: నర్సాపూర్ మండలంలోని రుస్తుంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం బీఆర్ఎస్ చేరారు. బీఆర్ఎస్ యువనాయకులు వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో 60 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భిక్షపతిరెడ్డి, నర్సింహారెడ్డి, హన్మంత్‌రెడ్డి, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు

మెరుగైన విద్యను అందించాలి

● జిల్లా విద్యాధికారి రాధాకిషన్

వెల్దుర్తి, నవంబర్ 9: విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించి వారిని తీర్చిదిద్దాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రమైన వెల్దుర్తి జడ్పీ హైస్కూల్‌లో గురువారం వెల్దుర్తి క్లస్టర్ స్థాయి ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల సమావేశంలో డీఈవో రాధాకిషన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సరళమైన పద్ధతిలో బోధించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిజిటల్ తెరలను ఉపయోగించి వీడియో రూపంలో విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులకు మంచిగా అర్థం అవుతుందన్నారు. గుణాత్మక విద్యను సాధించడం కోసం తీసుకోవాల్సిన చర్యలు, ఎఫ్ఎల్ఎన్ బోధన అమలు తీరును చర్చించి, వాటిలో ఉన్న లోటుపాట్లను సరి చేయడం కోసం తనతో పాటు పాఠశాల కాంప్లెక్సు హెచ్ఎం యాదగిరి, రిసోర్స్ పర్సన్ సాంబయ్య వివరించామని ఆయన వెల్లడించారు.

ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో

పోతంశెట్‌పల్లిలో మాక్ పోలింగ్

కొల్చారం, నవంబర్ 9: ప్రజాస్వామ్యంలో మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు వజ్రాయుధమని పోతంశెట్‌పల్లి పాఠశాల హెడ్‌మాస్టర్ మధుకర్ అన్నారు. మండల పరిధిలోని పోతంశెట్‌పల్లి పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ మాక్ పోలింగ్‌లో నామినేషన్ దాఖలు, బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేయడం,ఎన్నికైన అభ్యర్థికి ధృవపత్రం ఇవ్వడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తాన్, రజనీకాంత్, రాజిరెడ్డి, శంకర్, తులసి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

20 లీటర్ల మద్యం పట్టివేత

చిన్నశంకరంపేట, నవంబర్9: అనుమతి లేకుండా అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేశామని గురువారం చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ తెలిపారు. చిన్నశంకరంపేటలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన అరిగే శ్రీకాంత్ అనుమతులు లేకుండా అక్రమంగా 20 లీటర్ల మద్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారని ఎస్సై తెలిపారు. మద్యాన్ని స్వాధీనం చేసుకొని శ్రీకాంత్‌పై నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

నిజాంపేట: బచ్చురాజ్‌పల్లిలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకంను పరిశీలిస్తున్న తహసీల్దార్ సురేశ్‌కుమార్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

నిజాంపేట, నవంబర్ 9: గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట తహసీల్దార్ సురేశ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని బచ్చురాజ్‌పల్లిలో ఐకేపీ, రామాయంపేట పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ సందర్శించి రైతులతో మాట్లాడారు. దళారులకు ధాన్యం విక్రయించకూడదని, తేమ శాతం 17లోపు ఉండేట్లు చూసుకోవాలన్నారు. నాణ్యతా ప్రామాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి సిబ్బందితో సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు ఉన్నారు.